క్లుప్తంగా

చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండలో గ్రామ పంచాయతీ వద్ద తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి హాజరై శాస్త్రోక్తంగా భూమిపూజ చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు పొన్న శ్రీనివాస్, సానాది రాజు, రజక సంఘం నాయకులు అంజయ్య, సత్యం, వెంకటయ్య, రామచంద్రు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

గ్రామానికి చెందిన గొట్టిముక్కల లింగాచారి, కీర్తి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కాగా, బాధిత కుటుంబాలను వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి సోమవారం పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

చిల్పూరు: సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, అందుకు ఈసారి ఎకల్లో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజు అన్నారు. మండలంలోని వెంకటాద్రిపేట గ్రామానికి వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అందజేసినన ప్రొసీడింగ్ కాపీలను సర్పంచ్ కందుల రఘుపతికి అందజేశారు. మాజీ సర్పంచ్ చల్లా రాజమహేందర్‌రెడ్డి, గాదె జయపాల్‌రెడ్డి, పురుషోత్తం, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఛాగల్లుకు చెందిన పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చేపూరి చిరంజీవి తల్లి సుగుణమ్మ మృతిచెందింది. విషయం తెలుసుకుని ఎమ్మెల్యే రాజయ్య సోమవారం ఛాగల్లులో సుగుణమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇప్పగూడెంలో మహేష్ అంతిమయాత్రలో ఎమ్మెల్యే రాజయ్య తనదైన శైలిలో కాసేపు డప్పు దరువేయడం చర్చనీయాంశమైంది. ఆయన వెంట జెడ్పీటీసీ మారపాక రవి, పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల యాకయ్య ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల..

సుగుణమ్మ మృతిచెందిన విషయాన్ని తెలుసుకుని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కుమారుడు ఇమాన్యుయల్ రాజు, కాంగ్రెస్ నాయకులు ఛాగల్లులో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

'రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే'

కొడకండ్ల: త్వరలో జరుగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. సోమవారం ఏడునూతుల గ్రామంలో యాదవ, గౌడ, ముదిరాజ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఆమె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. సత్యనారాయణ, సురేష్‌నాయక్, వెంకన్న ఉన్నారు.

రాష్ట్రాభివృద్ధికి 'మోదీ' కృషి

బచ్చన్నపేట: రాష్ట్రాభివృద్ధికి ప్రధాన మంత్రి మోదీ కృషి చేస్తున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 9 సంవత్సరాల నుంచి రాష్ట్రానికి రూ. 9 లక్షల కోట్ల నిధులను మోదీ కేటాయించారని అన్నారు. అలాగే 900 కోట్లతో సమ్మక్క–సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయం, పసుపు బోర్డులను కూడా మంజూరు చేశారని అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని.. అందుకు వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని తెలిపారు. సద్ది సోమిరెడ్డి, జూకంటి గణేష్, బేజాడి సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు 34 రోజులు సమ్మె చేసిన సందర్భంగా మంత్రి ఇచ్చిన హామీ ఇంతవరకూ అమలుకు నోచుకోలేదని, ఈనెల 5 నుంచి తిరిగి సమ్మెలోకి వెళ్తున్నామని స్థానిక జీపీ కార్మికులు ఈఓ సత్యనారాయణకు సోమవారం సమ్మె నోటీస్‌ను అందజేశారు. కార్మికులు పులి నర్సింహులు, దామెర రవి, కుంభం రాజు, రాజు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హీ సేవా'

జనగామ రూరల్: గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో శామీర్‌పేటలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బి.తిరుపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ: బీజేపీ ఆధ్వర్యంలో..



జనగామ: ఆర్యవైశ్య మహాసభ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో..



జనగామ: మున్సిపల్ ఆధ్వర్యంలో..



జనగామ: హంసాత్ ఫౌండేషన్, టీఎస్ మీసా ఆధ్వర్యంలో..



జనగామ: జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో..



గాంధీ మార్గం అనుసరణీయం

జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, పలు సంఘాల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మహాత్మాగాంధీ బోధించిన అహింస, శాంతి మార్గాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. గాంధీ చూపిన మార్గం అనుసరణీయమని పేర్కొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



రఘునాథపల్లి: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య తదితరులు



బచ్చన్నపేటలో.. సర్పంచ్ మల్లారెడ్డి



నర్మెట: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



చిల్పూరులో.. సర్పంచ్ రాజకుమార్ తదితరులు



జనగామ: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



తరిగొప్పులలో..



జనగామ: పొన్నాల కార్యాలయంలో..



లింగాలఘణపురంలో.. సర్పంచ్ విజయ్‌మనోహర్



జనగామ రూరల్: నివాళులర్పిస్తున్న ఎంపీపీ



పాలకుర్తి టౌన్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డి



దేవరుప్పుల: సీతారాంపురంలో.. ఎంపీపీ సావిత్రి



కొడకండ్ల: నివాళులర్పిస్తున్న సర్పంచ్



జఫర్‌గఢ్‌లో..

నల్లా నర్సింహులు పోరాటం ఆదర్శం

పాలకుర్తి టౌన్: తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట యోధుడు నల్లా నర్సింహులు జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్‌లో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నల్ల నర్సింహులు కుమార్తె అరుణ, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నవీన్, సర్పంచ్ యాకంతరావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ ఉన్నారు.

నర్సింహులు ఆశయాలను కొనసాగిస్తాం

దేవరుప్పుల : తెలంగాణ రైతాంగ సాయధ పోరాటంలో గెరిల్లా యుద్ధవీరుడిలా పోరాడి విముక్తి పొందేందుకు తన జీవితాన్ని త్యాగం చేసిన నల్ల నర్సింహులు ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య అన్నారు. సోమవారం కడవెండిలో నర్సింహులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

దేశ్‌ముఖ్‌ల గుండెల్లో సింహస్వప్నం..

తెలంగాణ రైతాంగ సాయుధ పోరులో విస్నూర్ దేశ్‌ముఖ్‌ల గుండెల్లో గెరిల్లా యుద్ధతాంత్రికుడైన నల్లా నర్సింహులు సింహస్వప్నంగా నిలిచారని ఎంపీపీ బస్వ సావిత్రి, బీఆర్‌ఎస్ మండల సమన్వయకర్త పల్ల సుందర్‌రామిరెడ్డి అన్నారు. మండంలోని కడవెండిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్లా నర్సింహులు జయంతిని బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా వారిద్దరితోపాటు సర్పంచ్ బెల్లీనా కలిసి స్మారక స్థూపానికి ఘన నివాళులర్పించారు.



పాలకుర్తి టౌన్: నల్లా నర్సింహులు చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆయన కుమార్తె అరుణ

నర్సింహులు ఆశయ సాధనకు పాటుపడాలి

జనగామ రూరల్: తెలంగాణ పోరాటానికి నాయకత్వం వహించిన నల్ల నర్సిహులు ఆశయ సాధనకు పాటుపడాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి జనార్దన్ అన్నారు. నర్సిహులు జయంతిని పురస్కరించుకుని చేనేత కార్మిక సంఘం, పోపా ఆధ్వర్యాన సూర్యాపేటరోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అ'పూర్వ' సమ్మేళనం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఛాగల్లు జెడ్పీఎస్ఎస్‌లో 1975–76 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో సోమవారం నిర్వహించారు. 47 ఏళ్ల అనంతరం కలుసుకున్న బాల్య స్నేహితులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి హెచ్‌ఎం రాధాకృష్ణ, ఉపాధ్యాయుడు వెంకటాచార్యను సన్మానించారు. పాఠశాలకు తమవంతుగా బీరువాను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కొమురయ్య, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పోస్టర్ ఆవిష్కరణ

నర్మెట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సోమవారం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాగా, ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండి.గౌస్, ఫొటోగ్రాఫర్ల ఎక్స్‌పో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో ఫొటోగ్రాఫర్ల పాత్ర కీలకమైనదని, వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉంటూ తమవంతుకృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వలబోజు రమేష్‌ను పలువురు నాయకులు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు గాదె జోజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కల్యాణం మురళి, పార్టీ మండల కోఆర్డినేటర్ నీరటి సుధాకర్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పిట్లల రాజు, కుంటి కమలాకర్, సర్పంచ్ స్వేతా కిషన్, అసోసియేషన్ జిల్లా కోశాధికారి వలబోజు శ్రీనివాస్, జనార్దన్, శ్రీనివాస్, మండల ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరణలో ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

స్టేషన్‌ఘన్‌పూర్: పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని ఘన్‌పూర్ సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అన్నారు. స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం స్థానిక గ్రామ పంచాయతీలో ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతి నిర్వహించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ చెత్త రహిత భారత్ మన నినాదామని, ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ఈఓ ఎ.సత్యనారాయణ, ఉపసర్పంచ్ నీల ఐలయ్య, ఎంపీటీసీలు నర్సింహులు, దయాకర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే శివునిపల్లిలో జరిగిన గ్రామసభలో ఎంపీఓ సుధీర్‌కుమార్, తాటికొండలో జరిగిన గ్రామసభలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్‌లు ఉపసర్పంచ్, నాయకులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

చిల్పూరు: గ్రామంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తానని సర్పంచ్ ఏదునూరి రవీందర్ అన్నారు. లింగంపల్లిలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఉప సర్పంచ్ కంకటి రాజన్న, శ్రీకాంత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

కొడకండ్ల: గ్రామ పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి, నల్లా పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ పసునూరి మధుసూదన్ కోరారు. జీపీ వద్ద నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సఫాయి కార్మికులను సన్మానించారు. ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు నసీరుద్దీన్, డాక్టర్ హరికృష్ణ, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో పాలకుర్తి అభివృద్ధి

పాలకుర్తి టౌన్: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో పాలకుర్తి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని సర్పంచ్ వీరమనేని యాకాంతరావు అన్నారు. మండల కేంద్రంలోని జీపీలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ సర్వర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో సమస్యలపై నిలదీత

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో పలు సమస్యలపై గ్రామస్తులు నిలదీశారు. సర్పంచ్ బల్లెపు నర్సింగరావు అధ్యక్షతన సోమవారం గ్రామ సభను నిర్వహించారు. ఈ సభలో గ్రామంలో నెలకొన్న అంతర్గత రోడ్లు, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై గ్రామస్తులు ప్రశ్నించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అందరి సహకారంలో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, బిల్ కలెక్టర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

'ఒక్కసారి అవకాశం ఇవ్వండి'



లింగాలఘణపురం: ముప్పై ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ తప్పు చేయలేదు.. అవినీతి, అక్రమాలకు పాల్పడలేదు.. రాష్ట్రంలో ఒక్క పోలీసు కేసు కూడా లేదు.. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని రామచంద్రగూడెం, జీడికల్, గుమ్మడవెల్లి, సిరిపురం, మాణిక్యాపురం, క్లైంలో కార్యకర్తల సమావేశాల్లో శ్రీహరి పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కరువు ప్రాంతాలపై జనగామ, చేర్యాల, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో సాగునీటి కోసం తాను భారీనీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో దేవాదుల ప్రాజెక్టు రూపకల్పన చేశానని, కాంగ్రెస్ హయాంలో పనులు సాగలేదని, బీఆర్‌ఎస్ అధికారంలోనికి వచ్చిన అనంతరం ఫేజ్–1, ఫేజ్–2 పనులు పూర్తయి, ఫేజ్–3 కూడా పూర్తి కావస్తుందని, దీంతో 6 లక్షల 20వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. గ్రామాల్లో పర్యటించిన అనంతరం గుమ్మడవెల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ లవి మోసపూరిత వాగ్దానాలని, ఎన్నికలప్పుడే వ స్తాయని, ఆ పార్టీలను నమ్మొద్దని అన్నారు. సమావేశాల్లో ఎంపీపీ జయశ్రీ, జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్, సర్పంచ్‌లు వాణి, రాజు, శ్రీపాల్‌రెడ్డి, లక్ష్మి, శ్వేత, రంజిత్‌రెడ్డి, నాగేందర్ ఉన్నారు.

డయాలసిస్ సేవలు ప్రారంభం



జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌లో వైద్య సేవలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న రోగులకు వైద్యులు డయాలసిస్ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రాజు మాట్లాడుతూ కిడ్నీ బాధితులు డయాలసిస్ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

గ్రామస్థాయిలో న్యాయస్థానాలు ఉండాలి

జనగామ రూరల్: గాంధీజీ కలలు కన్న సంపూర్ణ స్వరాజ్యం రావాలంటే గ్రామ స్థాయిలో న్యాయస్థానాలు ఉండాలని సాధిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సాధిక్ అలీ అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం న్యాయ స్థానాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

సంక్షిప్త సమాచారం

సన్మానం

బచ్చన్నపేట: ఇటీవల బీఆర్‌ఎస్ మండల కోఆర్డినేటర్‌గా ఎన్నికైన పోచన్నపేటకు చెందిన సీనియర్ నాయకుడు మహమ్మద్ ఫిరోజ్‌ను సోమవారం పలువురు శాలువా కప్పి సన్మానించారు. శ్రీరాం రమేష్, శివకుమార్, వినోద్‌కుమార్ ఉన్నారు.

శివశంకర్ శాస్త్రికి..

మండలంలోని కొడవటూర్ గుట్టకు చెందిన త్రికంకణదారి శివశ్రీ డాక్టర్ పండరి శివశంకర్ శాస్త్రికి బ్రాహ్మణ వేదిక జ్యోతిష్య పండిత బిరుదు ఇచ్చి ఘనంగా సన్మానించారు. బ్రాహ్మణ సంక్షేమ వేదిక తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్ మేడిపల్లిలోని కన్వెన్షన్ హాల్‌లో రెండు రాష్ట్రాల జ్యోతిష్య పండితులు శాలువాలతో ఆయనను సన్మానం చేశారు.

భవన నిర్మాణ కార్మికులకు బైకులు ఇవ్వాలి

రఘునాథపల్లి: ప్రభుత్వం ప్రకటించిన విధంగా భవన నిర్మాణ రంగాల కార్మికులకు లక్ష బైకులు ఇవ్వాలని సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య డిమాండ్ చేశారు. బీఎస్‌ఆర్‌కేఎస్ వ్యవస్థాపకుడు కామల్ల ఐలన్న పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలో కార్మికులతో కలిసి ఆయన బైకుల దరఖాస్తు ఫారాలు ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వాతాల యాదగిరి, అంజయ్య, యాకయ్య, పసుల ఏలియా పాల్గొన్నారు.

సామాజిక సేవలో లయన్స్ క్లబ్

బచ్చన్నపేట: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతన మండల కమిటీని నియమించారు. ప్రెసిడెంట్ నరెడ్ల బాల్‌రెడ్డి, సెక్రెటరీ మహమ్మద్ ఫిరోజ్, కోశాధికారి దాసరి శ్రీనివాస్‌రెడ్డిలను నియమించి వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్‌కు జిల్లా గవర్నర్ వెంకటేశ్వర్‌రావు సహకారంతో రూ.12 వేల విలువైన రెండు ఫ్రీజర్ బ్యాక్సులను అందించారు. రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కందూర్ వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్, ప్రభాకర్, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

దళితులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

రఘునాథపల్లి: దళితులకు జీఓ 342 ప్రకారం 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని కేవీపీఎస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల అధ్యక్షుడు శాగ సాంబరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో కేవీపీఎస్ 25వ వార్షిక దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడారు. దళితులకు సంక్షేమ పథకాలు అందజేయడంలో ప్రభుత్వం జాప్యం వీడాలని నినాదాలు చేశారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా భీమయ్య

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెంలో సోమవారం అల్లూరి సీతారామరాజు ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాదం బీమయ్య, ఉపాధ్యక్షులుగా మతిన్, విజయ్, కార్యదర్శిగా దొంత శ్రీనివాస్, కోశాధికారిగా సాదం కొత్త శ్రీను తదితరులు ఎన్నికయ్యారు.

గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

జఫర్‌గఢ్: మండలంలోని హిమ్మత్‌నగర్‌లో గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాటికాయల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా మేర్గు రమేష్, కార్యదర్శిగా మేర్గు రామరాజు, ప్రధాన కార్యదర్శిగా తాటికాయల ప్రశాంత్, కోశాధికారి తుమ్మల శ్రీధర్, అర్గనైజర్‌గా మచ్చ అనిల్, సమాచార కార్యదర్శిగా పుల్ల కిషన్, కార్యవర్గ సభ్యులుగా సోమన్న, సాయి, సంపత్, సంతోష్, ప్రశాంత్, యాదగిరి తదితరులు ఎన్నికైన వారిలో ఉన్నారు.

చెక్కు అందజేత

చిల్పూరు: చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు శాగ సత్యనారాయణ మూడు నెలల కింద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతనికి పార్టీ సభ్యత్వం ఉండడంతో ప్రమాద బీమా చెక్కు రాగా సోమవారం ఎమ్మెల్యే రాజయ్య మృతుడి భార్య సత్యవతికి అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్..

బచ్చన్నపేట: మండలంలోని ఆలింపూర్ గ్రామంలో పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గ్రామ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి సోమవారం అందజేశారు. గ్రామానికి చెందిన సత్యనారాయణ, రవిలకు మంజూరైన చెక్కులను అందించారు. నర్సింహులు, ఫిరోజ్, అంబదాసు, తిరుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలి

పాలకుర్తి టౌన్: తెలంగాన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు పాలకుర్తిలో స్థలాన్ని కేటాయించాలని సోమవారం సర్పంచ్ వీరమానేని యాకాంతరావుకు యాదవ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు.

జీఓ 142ను రద్దు చేయాలి

రఘునాథపల్లి: వైద్యులు, సిబ్బందికి వ్యతిరేకంగా ఉన్న జీఓ 142ను రద్దు చేసేలా ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని సోమవారం రఘునాథపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద వారు గాంధీ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి వినతి పత్రం సమర్పించారు.

టీడీపీ నిరసన

జనగామ: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సంఘీభావంగా టీడీపీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామిని హరీష్ తదితరులు నిరసన దీక్ష చేపట్టారు. పట్టణ అధ్యక్షుడు సమ్మయ్య, బెడిదే మైసయ్య, ఏల్లేష్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

'మోదీ పర్యటనతో సీఎం కేసీఆర్‌కు వణుకు'

పాలకుర్తి టౌన్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనతో సీఎం కేసీఆర్‌కు వణుకు పుడుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు.

పేదలకు అభయ హస్తం అందించేది కాంగ్రెస్ ఒక్కటే

చిల్పూరు: పేదలకు అభయ హస్తం అందించేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని పార్టీ ఎన్నికల ప్రచార ఇన్‌చార్జ్ లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాజవరంలో సోమవారం పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీంలపై గ్రామంలో ప్రచారం నిర్వహించారు.

గ్రామాల అభివృద్ధికి నిధుల కేటాయింపు

నర్మెట: మండలంలోని అవార్డు గ్రహీత గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ బీఆర్‌ఎస్ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్దిరాజిరెడ్డి, సర్పంచ్‌లు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, పగడాల విజయ నర్సయ్య సోమవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. కాగా, సానుకూలంగా స్పందించిన ఆయన అవార్డు గ్రామాలైన నర్మెట, హన్మంతాపూర్‌లతో పాటు మచ్చుపహాడ్‌లో సీసీరోడ్ల నిర్మాణానికి రూ. 30 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

తరిగొప్పుల: మండలంలోని బొత్తలపర్రెలో మహాత్మాగాంధీ ఉపాధిహామీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ భూక్య కమలరవి సోమవారం ప్రారంభించారు.

కార్మికులంతా ఐక్యంగా ఉండాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఏ సమస్య వచ్చినా కార్మికులంతా ఐక్యంగా ఉండి పరిష్కరించుకోవాలని మార్బుల్ గ్రానైట్ వర్కర్ల అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు గై రాజు అన్నారు. డివిజన్ కేంద్రంలో మార్బుల్ గ్రానైట్ వర్కర్ల నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బొజ్జ రాజు, గాదె ఎల్లస్వామి, దార రాజు, ప్రధాన కార్యదర్శి సముద్రాల రాజు, కోశాధికారి రాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.